కాంగ్రెస్‌ది నిరంకుశ పాలన

మాజీ జడ్పీ చైర్‌పర్సన్ బిందు

బయ్యారం, సెప్టెంబర్13 : కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పాలన సాగిస్తున్నదని మాజీ జడ్పీ చైర్‌పర్సన్ ఆంగోత్ బిందు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ప్పటి నుంచి రాష్ట్రంలో నిర్బంధ పాలన కొనసాగుతున్నదన్నారు. మాజీ మంత్రి హరీశ్‌రావు అరెస్ట్, కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి ఘటనలే ఇందుకు నిదర్శనమన్నారు. పోలీసులతో తెలంగాణ సమాజాన్ని అణచివేయడం సాధ్యంకాదన్నారు. ఉద్యమ సమయంలో సమైక్యవాదుల కుట్రలను తిప్పికొట్టి, రాష్ట్రాన్ని సాధించుకున్నట్లు తెలిపా రు.రేవంత్‌రెడ్డి సర్కారు అణచివేతను ఎదురించి, గ్యారెంటీలు అమ లు చేయించడానికి ఎంతటి పోరాటాలకైనా సిద్ధమని తెలిపారు.

వినాయకుడికి పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ రవీందర్ రావు

వినాయక పూజల్లో ఎమ్మెల్సీ

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 13 : మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద శుక్రవారం ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు ప్రత్యేక పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

పెద్దవంగర పాఠశాలలో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న కోరమండల్ అసోసియేట్ ప్రతినిధులు

దాతల సహకారం అవసరం

పెద్దవంగర, సెప్టెంబర్ 13 : ప్రభుత్వ పాఠశాలలకు దాతల సహకారం అవసరమని నోడల్ ప్రధానోపాధ్యాయుడు బీ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కోరమండల్ మన గ్రోమోర్ సంస్థ ఆర్థిక సహకారంతో రూ.4లక్షలతో వాటర్ ప్లాంట్‌ను కోరమండల్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ విశ్వనాథన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం శ్రీనివాస్‌రెడ్డి, హెచ్‌ఆర్ మానస, ఏరియా మేనేజర్ శివకోటిరెడ్డి, మేనేజర్ సురేశ్, స్థానిక ప్రతినిధులు మహేశ్, కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు రాజలింగం, సదయ్య, తఖీపాషా, ముఖేశ్, గౌరీశంకర్, శ్రీధర్, సత్యం రమేశ్, సారయ్య, సువర్ణ పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 13 : బాల్య వివాహాల నిర్మూలనపై శుక్రవారం మండల పరిధిలోని కంబాలపల్లి గ్రామంలో ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ నిర్వాహకురాలు రాజేశ్వరి మాట్లాడుతూ.. చిన్నతనంలో ఆడబిడ్డలకు వివాహాలు చేయడం వల్ల అనేక అనర్థాలు జరుగుతాయన్నారు. ఒక నిర్ణీత వయసు వచ్చేవరకు పెండ్లి చేయొద్దని సూచించారు. కార్యక్రమంలో మహిళలు, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మరిపెడ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **ధారావత్ మంగి**, W/o : వీరన్న, వయస్సు : 51 సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : జుజుర్ తండ, మోదుగులగూడెం, కురవి మండలం, మహబూబాబాద్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : గ్రామపంచాయితీ జుజుర్‌తండ, (పూర్వపు గ్రామ పంచాయితి మోదుగులగూడెం), మండలం, మండల పరిషత్తు కురవి, జిల్లా, జిల్లా పరిషత్తు మహబూబాబాద్ మరియు జిల్లా రిజిస్ట్రారు వరంగల్, సబ్ రిజిస్ట్రార్ మహబూబాబాద్ వారి పరిధిలో గల జుజుర్ తండ, గ్రామ పంచాయితి ఇ.నెం. 7-35, (అసిస్మెంట్ నెం. 763)లోని R.C.C. కప్పు గృహ విస్తీర్ణం. 294.81 చ॥ఫీట్లు, A.C. Sheet కప్పు గల గృహ విస్తీర్ణం. 253.81 చ॥ఫీట్లు, గృహముతో సహా మొత్తం స్థలం విస్తీర్ణం. 280.32 చ॥గ॥లు. సమము. 234.38 చ॥మీ॥లు (ఇట్టి గృహము వయస్సు 30 సం॥లు గ్రామ కంఠం పరిధిలోనిది). **డాక్యుమెంట్ నెం. 8016/2024** గల ఆస్తికి హద్దులు : **తూర్పు**: ఇస్సావత్ పకీరి గారి స్థలము, దాత మిగత స్థలము, **పడమర** : దాత మిగత స్థలము, కామన్ లెన్, **ఉత్తరం** : గ్రామ పంచాయితి రోడ్డు మరియు కామన్ లెన్, **దక్షిణం** : బానోతు పడత గారి గృహము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మహబూబాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ..

కురవి: నీరోలు పోలీసుస్టేషన్‌లో..

డోర్నకల్ పోలీసుస్టేషన్‌లో

నిర్బంధ ప్రజా పాలన

- అర్ధరాత్రి బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్
- హైదరాబాద్‌కు వెళ్లకుండా ఎక్కడికక్కడ అడ్డగింత
- ఇది అప్రజాస్వామికమని బీఆర్ఎస్ శ్రేణుల ఆగ్రహం

మహబూబాబాద్ (నమస్తే తెలంగాణ), సెప్టెంబర్ 13/ నెట్‌వర్క్ : కాంగ్రెస్ ప్రజాపాలనలో నిర్బంధ కాండ కొనసాగుతున్నది. జిల్లావ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులను గురువారం అర్ధరాత్రి పోలీసులు అరెస్టు చేసి స్టేషన్లకు తరలించారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ గూండాల దాడిని నిరసిస్తూ శాంతియుతంగా ఆందోళన చేస్తున్న హరీశ్‌రావును పోలీసులు గురువారం రాత్రి అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు. ఇందులోభాగంగా హరీశ్‌రావు పిలుపుమేరకు హైదరాబాద్‌కు బయలుదేరిన జిల్లాలోని బీఆర్ఎస్ నాయకులను గురువారం అర్ధరాత్రి పోలీసులు అడ్డుకున్నారు. అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. జిల్లావ్యాప్తంగా సుమారు 79మంది బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు యాల మురళీధర్‌రెడ్డి, ఫరీద్, తేల శ్రీనివాస్, జేరిపోతులే వెంకన్న, అశోక్, గూడూరు మండలంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు భరత్‌కుమార్‌రెడ్డితో పాటు మరో నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. డోర్నకల్ మండలంలో మాజీ ఎంపీపీ బాలూనాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కత్తెరశాల విద్యాసాగర్, మాజీ ఎంపీటీసీ విజయ్‌పాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు మోహన్, పాండునాయక్, సమ్మిరెడ్డి, శ్రీనివాస్, తేజావత్ రమేశ్, బయ్యారం మండలంలో మండల అధ్యక్షుడు తాత గణేశ్, నాయకులు లక్ష్మణ్‌నాయక్, శ్రీనునాయక్, సత్యనారాయణ, జర్పుల శ్రీను, జగన్, గార్ల మండలంలో మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, శీలంశెట్టి రమేశ్, పానుగంటి రాధాకృష్ణ, తాళ్లూరి శ్రీనివాస్‌రావు, యాకూబ్‌పాషా, బండారి వెంకటేశ్, సీరోలు మండలంలో మాజీ ఎంపీటీసీ తేజావత్ బోజునాయక్, మక్కల వెంకన్న, ఆంగోతు రాజు, ఇస్లావత్ వీరన్న, బానోత్ రవి, నెల్లికుదురు మండలంలో మాజీ జడ్పీటీసీ మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి, బండారి శ్రీనివాస్‌రెడ్డి, మునిగంటి కుమార్, నర్సింహులపేట మండలంలో మండల మాజీ అధ్యక్షుడు ఖాజమియా, బండి రమేశ్, సురేశ్, దంతాలపల్లి మండంలో యువజన మండల అధ్యక్షుడు వీరబోయిన కిశోర్‌కుమార్, నాయకులు ఎల్లు కృష్ణ రెడ్డి, కిసాన్‌నాయక్, అంకం సోమేశ్వర్, శ్రవణ్, రమేశ్, పెద్దవంగర మండలంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య, సంజయ్, నాయకులు దుంపల సమ్మయ్య, మాజీ సర్పంచ్ చింతల భాస్కరరావు, మరిపెడ మండలం ఎల్లంపేటలో తాళ్లపిల్లి శ్రీనివాస్, మరిపెడలో ఉప్పల నాగేశ్వర్‌రావు, ఆనెపురంలో లాలూసింగ్‌తోపాటు మరికొందరు నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

మరిపెడ పోలీస్‌స్టేషన్‌లో..

బయ్యారం పోలీస్‌స్టేషన్‌లో..

గార్ల పోలీస్‌స్టేషన్‌లో..

తొర్రూరు పోలీస్‌స్టేషన్‌లో..

నెల్లికుదురు పోలీస్‌స్టేషన్‌లో..

నర్సింహులపేట పోలీస్‌స్టేషన్‌లో..

పెద్దవంగర పోలీస్‌స్టేషన్‌లో..

మెరుగైన వైద్యం అందించాలి

ఏరియా వైద్యశాలను తనిఖీ చేసిన ఎంపీ బలరాంనాయక్

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 13 : రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఎంపీ పోరిక బలరాంనాయక్ వైద్యులను ఆదేశించారు. శుక్రవారం ఆయన పట్టణంలోని ఏరియా వైద్యశాలను తనిఖీ చేసి మాట్లాడారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం దవాఖానలో చికిత్స పొందుతున్న ఇంటికన్నెకు చెందిన తిడబోయిన విజయ్‌ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సూపరింటెండెంట్ శ్రీనివాసులు, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్ పాల్గొన్నారు. సీపీఎం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సూర్నపు సోమయ్య సతీమణి సావిత్రి ఇటీవల మృతి చెందగా, శుక్రవారం సోమయ్యను ఎంపీ బలరాంనాయక్ పరామర్శించారు. సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఎంపీ బలరాంనాయక్ క్యాంపు కార్యాలయంలో సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు వినతి పత్రాన్ని అందజేశారు.

వైద్య సేవలను గురించి రోగులను అడిగి తెలుకుంటున్న ఎంపీ

చెరువులను కాపాడాలి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 13 : జిల్లాలోని చెరువులు, కుంటలను మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు సింగని అశోక్ అధికారులను కోరారు. శుక్రవారం పట్టణంలోని ముదిరాజ్ భవనంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ..పట్టణంలోని అనేక చెరువులను ఆక్రమించి ప్లాట్లు చేశారని, వెంటనే సర్వే చేయించి కాపాడాలన్నారు.కార్యక్రమంలో గుగులోత్ భీమానాయక్, దశరథం, సరేశ్, బాలకృష్ణ, నర్సయ్య పాల్గొన్నారు.

ఎంఈవోపై చర్యలు తీసుకోవాలి

మహబూబాబాద్ రూరల్: అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ విద్యా శాఖ భ్రష్టు పట్టిస్తున్న ఎంఈవో పూల్‌చంద్‌పై చర్యలు తీసుకోవాలని ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేశ్ కోరారు. ఈ మేరకు శుక్రవారం డీఈవో రాజేశ్వర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భామీ, మంగీలాల్, సుగుణ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కురవి, సెప్టెంబర్ 13 : మండలం అయ్యగారిపల్లి సబ్‌స్టేషన్‌లో విద్యుత్ మరమ్మతు కారణంగా శనివారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ శారద తెలిపారు. కురవి, తిరుమలాపురం, అయ్యగారిపల్లి, నల్లెల్ల గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

వరద బాధితులకు చేయూత

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 13 : వరద బాధితుల కోసం టీయూడబ్ల్యూజే జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్‌కు రూ.50వేల చెక్కును అంద చేశారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. వరద బాధితులకు ప్రతి ఒక్కరూ అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీహరి, మధు, రియాజ్, ఉపేందర్ పాల్గొన్నారు.

17న ప్రజాపాలన దినోత్సవం

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 13 : జిల్లావ్యాప్తంగా 17న ప్రజాపాలన దినోత్సవం నిర్వహించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా, మండల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరేయాలన్నారు. ప్రొటోకాల్ ప్రకారం అతిథులకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నరసింహారావు, నర్మద, హరిప్రసాద్, మండల అధికారులు పాల్గొన్నారు.

న్యాయవాదికి పరామర్శ

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 13 : ఇటీవల హైదరాబాద్‌లో శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటికి వచ్చిన ప్రముఖ న్యాయవాది, బార్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సంద కృష్ణను శుక్రవారం ఆయన నివాసంలో ఎమ్మెల్సీ రవీందర్‌రావు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుకున్నారు. ఆయన వెంట కన్న, వెంకన్న, రాములు ఉన్నారు.

స్నేహితుడి కుటుంబానికి సాయం

పెద్దవంగర, సెప్టెంబర్13 : స్నేహితుడి కుటుంబానికి తోటి స్నేహితులు ఆర్థిక సాయం చేశారు. మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన మొగలగాని రజినీకాంత్ తండ్రి వెంకటసోములు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. తోటి స్నేహితులు ఆయన కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్రీనివాస్, పాక శ్రీను, ఆవుల మహేశ్, నారబోయిన రమేశ్, ఆవుల వెంకన్న, నిమ్మల వీరస్వామి, పాలవెల్లి వీరన్న పాల్గొన్నారు.

నాలుగు రోజులు మార్కెట్‌కు సెలవులు

మహబూబాబాద్ రూరల్/ కేసముద్రం : కేసముద్రం, మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్లకు నాలుగు రోజులు సెలవులు ప్రకటించారు. 14, 15న సాధారణ సెలవులు, 16న వినాయక నిమజ్జనం,17న మిలాద్- ఉన్- నబీ పండుగ సందర్భంగా సెలవులు ప్రకటించినట్లు తెలిపారు. తిరిగి 18న మార్కెట్లు ప్రారంభమవుతాయి.

టై, బెల్టుల పంపిణీ

కేసముద్రం, సెప్టెంబర్ 13 : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శివం బుక్స్ స్టోర్ యజమాని సుగన్‌సింగ్ శుక్రవారం టై, బెల్టులు అందజేశారు. 285 మంది విద్యార్థులకు సుమారు రూ.25వేల విలువైన టై, బెల్టులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ ఎం రాజు, పీటీఈ రాజేందర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, నరసింహారెడ్డి, కుమారస్వామి, కృష్ణవేణి, శ్రీనివాస్, సదయ్య పాల్గొన్నారు.

యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు

తొర్రూరు, సెప్టెంబర్ 13: యుద్ధ ప్రాతిపదికన చెరువుల మరమ్మతు పనులు చేపడుతున్నామని నీటిపారుదల శాఖ ఎస్ఈ ఆర్ సుధీర్ తెలిపారు. ప్రమాదకరంగా మారిన మండలంలోని వెలికట్ట గ్రామ ఊర చెరువు కరకట్టను శుక్రవారం ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు పరిశీలించారు. ఎస్ఈ మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన వర్షాలతో చెరువుల కరకట్టలు ప్రమాదపు అంచున ఉన్నాయని, వాటి బలోపేతానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ ఆర్ రమేశ్‌బాబు, డీఈ సునీల్‌కుమార్, ఏఈ శ్రీనివాసరావు, కాంగ్రెస్ ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 13 : కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కోటేశ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఈ నెల 30న నిర్వహించనున్న కార్మికసదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, హమాలీ, మోటార్ వెహికల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు.కార్యక్రమంలో జబ్బార్, నాగేశ్వరరావు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

సంపులో పడి బాలుడు మృతి

మన్వీత్(ఫైల్)

పెద్దవంగర, సెప్టెంబర్ 13 : నీటి సంపులో పడి బాలుడు మృతి చెందిన ఘటన శుక్రవారం చిట్యాల గ్రామంలో జరిగింది. ఎస్సై క్రాంతికిరణ్ కథనం ప్రకారం.. చిట్యాల గ్రామానికి చెందిన తన్నీరు వేణు, రమ దంపతుల కుమారుడు మన్వీత్ (3) ఆడుకుంటూ వెళ్లి నీటి సంపులో పడి మృతి చెందాడు. తల్లి రమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మట్టి పోసి.. చదువును చేసి..

కేసముద్రం, సెప్టెంబర్ 13 : మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రాంగణం చిన్నపాటి వర్షాలకే బురదమయంగా మారి విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారు. దీంతో స్పందించిన గ్రామానికి చెందిన ఏర్పుల కుమారస్వామి రూ.10 వేల విలువైన మట్టిని పోయించి, చదును చేయించి విద్యార్థుల ఇబ్బందులను తొలగించాడు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మంచాల యాకరాజ్యం, సంకు శ్రీనివాస్‌రెడ్డి, యాకన్న, దేవేందర్, కృష్ణ, రవి, వెంకన్న పాల్గొన్నారు.

జిన్నాలవాగులో ఒకరి గల్లంతు

బయ్యారం సెప్టెంబర్ 13 : నామాలపాడు శివారు జిన్నాల వాగులో పడి ఒకరు గల్లంతైన ఘటన శుక్రవారంరాత్రి జరిగింది. ధర్మపురం గ్రామానికి చెందిన పూనెం వెంకన్న (40)కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. శుక్రవారం రాత్రి బహిర్భూమికి వెళ్లిన వెంకన్న కాలుజారి వాగులో పడి గల్లంతయ్యాడు.

అనారోగ్యంతో వార్డు కార్యదర్శి మృతి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 13 : మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు బీఆర్ఎస్ కార్యదర్శి శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. ఏటిగడ్డతండాకు చెందిన బానోత్ వెంకట్రామ్ (47) పది రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. పరిస్థితి విషమించి శుక్రవారం సాయంత్రం మృతి చెందాడు. మృతుడికి భార్య పద్మ, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936

NTW-326316

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

ఆయుర్వేద వైద్య భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

ఆయుర్వేద వైద్యంపై ప్రభుత్వం దృష్టి

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

తొర్రూరు, సెప్టెంబర్ 13: ఆయుర్వేద వైద్యాన్ని మెరుగుపరిచేలా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారిస్తున్నదని ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి తెలిపారు. రూ.20లక్షలతో పట్టణంలో నిర్మించిన ఆయుర్వేద వైద్యశాలను శుక్రవారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి, ఆయుష్ విభాగం రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ప్రమీలాదేవి, డీఎంహెచ్‌వో మురళీధర్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. సీనియర్ వైద్యుడు డాక్టర్ కిరణ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఆయుర్వేద వైద్య విద్యను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్‌రాజు, సీనియర్ వైద్యులు డాక్టర్ నిరంజని జకోటియా, ఆర్డీవో నర్సింగరావు, తహసీల్దార్ శ్రీనివాస్, డీపీఎం శ్రావణ్, డాక్టర్ రవికుమార్, కౌన్సిలర్ సునీత, వైద్యులు మీరాజ్, జ్వలిత, మానస, ప్రియాంక పాల్గొన్నారు.

పనులను పూర్తి చేయాలని ఎమ్మెల్యేకు వినతి

తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు బంజారా నగర్‌లో ఆగిపోయిన పనులను పూర్తి చేయాలని కోరుతూ శుక్రవారం ఎమ్మెల్యే యశస్వినీరెడ్డికి బంజారానగర్‌వాసులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ధరావత్ భీమానాయక్, వార్డు అధ్యక్షుడు బాలూనాయక్, భూక్యా శ్రీనివాస్, గణేశ్, బిచ్చనాయక్, రామచంద్రు, పూలు, అమ్మ, బాసు, సోమన్న, మంగు నాయక్, జగన్, సురేశ్, గోపి, సర్వణ్ పాల్గొన్నారు.

పుస్తకాల పంపిణీ

మరిపెడ, సెప్టెంబర్13: వరద బాధిత కుటుంబాల్లోని విద్యార్థులకు సెన్సేషనల్ గ్రూప్ ఆఫ్ కంపెనీ ఆధ్వర్యంలో శుక్రవారం పుస్తకాలను పంపిణీ చేశారు. భారీ వర్షాలతో ఎల్లంపేట పాఠశాలలో విద్యార్థుల పుస్తకాలు తడిసిపోయాయి. సంస్థ ఆధ్వర్యంలో 182మంది విద్యార్థులకు పుస్తకాలు, నోట్ బుక్ అందజేశారు.

22 క్వింటాళ్ల నల్లబెల్లం పట్టివేత

నెల్లికుదురు, సెప్టెంబర్ 13 : అక్రమంగా తరలిస్తున్న 22 క్వింటాళ్ల నల్లబెల్లం, క్వింటా పటికను శుక్రవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై రమేశ్‌బాబు కథనంప్రకారం.. మండలంలోని ఆలేరు బస్టాండ్ వద్ద పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు ట్రాక్టర్‌ను ఆపి తనిఖీ చేయగా నల్లబెల్లం, పటిక దొరికాయి. ట్రాక్టర్‌లో ఉన్న మహబూబాబాద్ మండలం అయోధ్య గ్రామానికి చెందిన గుగులోత్ నెహ్రూను విచారించగా, రూ.2.20లక్షల విలువ చేసే 22 క్వింటాళ్ల నల్లబెల్లం, రూ.10 వేల విలువ చేసే క్వింటా పటికను తరలిస్తున్నట్లు ఒప్పుకున్నాడు. నెహ్రూపై కేసు నమోదు చేసి ట్రాక్టర్, నల్లబెల్లం, పటికను సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

నెల్లికుదురు: స్వాధీనం చేసుకున్న బెల్లాన్ని చూపుతున్న పోలీసులు

నర్సింహులపేటలో 15 క్వింటాళ్లు..

నర్సింహులపేట, సెప్టెంబర్ 13: నల్లబెల్లం, పటిక తరలిస్తున్న ఒకరిపై కేసు నమోదు చేసి, టాటాఏస్ వాహనాన్ని సీజ్ చేసిన ఘటన మండలంలో శుక్రవారం జరిగింది. ఎస్సై కథనం ప్రకారం.. బోల్ తండాకు చెందిన లూనావత్ కోటేశ్ గోల్‌తండా నుంచి 15 క్వింటాళ్ల నల్లబెల్లం, క్వింటా పటికను టాటాఏస్ వాహనంలో తీసుకెళ్లి వస్త తండాలో నిల్వ చేస్తున్నారు. శుక్రవారం తెల్లవారుజామున పోలీసులు తనిఖీ చేయగా నల్లబెల్లం, పటిక పట్టుబడింది. వాహనాన్ని సీజ్ చేసి, ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నాలాల పరిశీలన

కేసముద్రం, సెప్టెంబర్ 13: మండల కేంద్రంలోని నాలాలను శుక్రవారం నీటి పారుదల శాఖ అధికారులు పరిశీలించారు. అమినాపురం ఊర చెరువు మత్తడి నీరు కేసముద్రం మండల కేంద్రం నుంచి ఉప్పరపల్లి ఊర చెరువుకు చేరుతున్నది. కాగా, మండల కేంద్రంలో నాలాలకు ఇరువైపులా ఉన్న భూమి ఆక్రమణకు గురికావడంతో ఇటీవల కురిసిన వర్షాలకు వరద నీరు దుకాణాలు, ఇండ్ల లోకి చేరి తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. ఈ మేరకు అధికారులు అమినాపురం చెరువుమత్తడి